హైదరాబాద్ వార్త

అధిగమిస్తే..ఆధిక్యమే..!

-పదోతరగతి ఫలితాలపై విద్యాశాఖ ఫోకస్
-విద్యార్థులకు స్పెషల్ క్లాస్‌లు..మాక్ టెస్ట్‌లు
-ఉర్దూ మీడియంపైనా ప్రత్యేత దృష్టి
-మెరుగైన ఫలితాలు సాధిస్తామంటూ ధీమా

హైదరాబాద్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: గెలుపు ఎవరి సొత్తు కాదు..శ్రమించి చూడు విజయం తప్పక నీవాకిట తలుపుతడుతుంది. విద్యార్థి జీవితంలో పదోతరగతి ఒక మైలురాయి... వాటి ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ, శ్రద్ధ వహించి పనిచేస్తే కచ్చితంగా ఉత్తమ ఫలితాలు సిద్ధిస్తాయి. గత ఫలితాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుంది. ఫలితాల తక్కగానికి గల కారణాలను గుర్తిస్తూ వాటికనుగుణంగాముందుకు వెళ్తుంది. గతేడాది ఏఏపాఠశాలల్లో ఉత్తీర్ణతశాతం తగ్గింది.ఏపాఠశాలల్లో విద్యార్థులు ఏఏసబ్జెక్ట్‌ల్లో వెనకబడి ఉన్నారో గుర్తించి ప్రణాళికలు రూపొందించింది. హైదరాబాద్ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 1,385,మాధ్యమిక 656,ఉన్నత 1,468, హైయ్యర్ సెకండరీ స్కూళ్లు 13తో కలిపి మొత్ం 3,522 స్కూళ్లు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో దాదాపు 8.5లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 8వేలమంది పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. పరీక్షలు దగ్గరపడుతుండటంతో ఫిబ్రవరి,మార్చి నెలల్లో ఉన్న సమయాన్ని విధ్యార్థులను చదివించడంపై ఫోకస్ పెట్టినట్లు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల విధులతో కొంత ఆంతరాయం కలిగినా..గతేడాదికంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యాశాఖ అధికారులు తెలుపుతు న్నారు. ఈదిశగా ప్రత్యేగ చొరవతో సబ్జెక్టుల్లో వెనబడిన విద్యార్థుల సందేహాలను నివృతి చేయడానికి, పునశ్చరణ తరగుతలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని ఉపాధ్యాయులకు సూచిస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలల సమయంతోపాటు దనంగా తరగతులు నిర్వహిస్తూ ఉదయం గంట,సాయం త్రం గంట రెండుగంటల పాటు విద్యార్థులకు అదనపు శిక్షణ ఇస్తున్నారు.

ఉర్దూ బోధనకు విద్యావాలంటీర్లు..

హైదరాబాద్‌లో ఉర్దూ,ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున వాటిపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. గతేడాది కంటే ఈసారి విద్యార్థుల సంఖ్య పెరిగినందున ఆమేరకు ఉత్తీర్ణతశాతం కూడా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. గతేడాది ఉర్దూ మీడియం పాఠశాలల్లో గణితం,భౌతికశాస్త్రం భోదించే ఉపాధ్యాయులు లేకపోవడంతో ఫలితాలపై ఆప్రభావం పడింది. ఈసారి అలాంటి సమస్యలు తలెత్తకూడదనే.. టీచర్లు లేని చోట్ల ఉర్దూ మీడియంలో బోధన చేసే విద్యావాలంటర్లను ప్రతే ్యకంగా నియమించారు.

గతేడాది 88.53 శాతం ఉత్తీర్ణత..

2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలనుంచి 73,911 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ఇందులో 65,436మంది (88.53)శాతం పాసయ్యారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 7,445 మంది హాజరుకాగా 5,873 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ స్కూళ్ల నుంచి 66,466 మంది హాజరైతే..59,563 మంది పాసయ్యా రు. 6,903మంది ఫెయిలయ్యారు. ఇలా 20 25లో 88.53 నమోదుకాగా, 2024 లో 86. 76, 2023లో 80.29శాతం ఉత్తీర్ణత నమోదైంది.

వృద్ధులకు అహ్లాదకరమైన వాతావరణం అందించాలి

-ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సీనియర్ సిటిజన్స్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి మెరుగైన సేవలందించటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి అన్నారు.గురువారం టోలిచౌకి అనురాగ్ కాలనీలో గల అనురాగ్ మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేధో దివ్యాంగుల శిక్షణా కేంద్రం అలాగే సీనియర్ సిటిజన్ల గృహాన్ని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు, దివ్యంగా పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, సమయానికి ఆహార పదార్థాలలో అందించాలని అలాగే మానవసేవే మాధవసేవా అని ప్రతి ఒక్కరు సేవ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. కేంద్రంలో సీనియర్ సిటిజన్లు, మేధో దివ్యాంగులతో పాటు అన్ని విభాగాల సిబ్బందితో ఆత్మీయంగా కలియతిరిగి వారితో సంభాషించారు. దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమాన్ని అలాగే వృద్ధులు తయారు చేసిన వృత్తిపరమైన ఉత్పత్తులను ఆమె పరిశీలించి అభినందించారు. అలాగే సంస్థలోని సీనియర్ సిటిజన్లు, సిబ్బందితో కలిసిమెలిసి వారి సమస్యలు, అవసరాలను ఈ సందర్భంగా తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు, సీనియర్ సిటిజన్లతో కూడా మాట్లాడి, వారి రోజువారి కార్యక్రమాలను, సంస్థ ద్వారా పొందుతున్న లబ్ది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సంస్థలో మొత్తం 72 మంది మేధో వికలాంగులు ఉన్నారని, అందులో 20 మంది నివాస వసతి పొందుతున్నారని, అలాగే 30 మంది సీనియర్ సిటిజన్లు అక్కడ నివసిస్తున్నారని సిబ్బంది వివరించారు. మేధో దివ్యాంగుల కోసం దియా తయారీ, బుక్ బైండింగ్, ఫినాయిల్ తయారీ, కంప్యూటర్ , టైలరింగ్ వంటి వృత్తిపరమైన శిక్షణలను కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు యోగా, సంగీత తరగతులు , ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమం కోసం తగిన సిబ్బంది ఉన్నారని కూడా వివరించారు.తదుపరి వంటగది, భోజనశాల, యోగా హాల్, సంగీత శిక్షణ గది వంటి అన్ని సౌకర్యాలను పరిశీలించి, సంస్థ నిర్వహణ తీరుపై సంతోషం వ్యక్తం చేసి నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈకార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, తహసిల్దార్ అనిత రెడ్డి, సంస్థ అధ్యక్షులు ఠాగూర్, కార్యదర్శి టి. మాధవుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై అక్రమ కట్టడాల కూల్చివేత

-ఫుట్‌పాత్ ఆక్రమణల పేరుతో పేదల దుకాణాల తొలగింపు
-ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నిస్తున్న ప్రజలు

బాగ్ లింగంపల్లి లో జేసీబీలతో ఫుట్‌పాత్‌లపై వెలసిన షాపులను కూల్చివేస్తున్న దృశ్యం

చిక్కడపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి ప్రధాన రహదారి తో పాటు సుందరయ్య పార్క్ సమీపంలో పార్క్ చుట్టూరా చిరు వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తుల షాపులను హైకోర్టు ఉత్తర్వుల నేపంతో జిహెచ్ఎంసి అధికారులు భారీగా పోలీసు బలగాల సహాయంతో గురువారం ఉన్నపలంగా భారీ జెసిబి లతో ఎక్కడి కక్కడ షాపులను తొలగించారు. కనీసము ముందస్తు నోటీసులు హెచ్చరికలు జారీ చేయకుండానే చిరు వ్యాపారుల షాపులను నేలమట్టం చేశారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో చిరు వ్యాపారులు ఏమి చేయాలో తెలియని స్థితిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆకస్మాత్తుగా షాపులను తొలగిస్తే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునే సమయం ఇవ్వకుండా షాపులు తొలగించడంపై వారు ఆగ్రహం వక్షం చేశారు. ఫుట్ పాత్ ఆక్రమణ పేరుతో చిరు వ్యాపారస్తుల వ్యాపారాలను తొలగిస్తున్నారు సరే మరి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో అక్రమ కట్టడాలు అక్రమ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి కనీసం అటు వైపు కన్నెత్తి చూడరే అదే బాగ్లింగంపల్లిలో మాజీ కార్పొరేటర్ తన ఇష్టానుసారంగా అక్రమ కట్టడం కట్టిన దాని వైపు కన్నెత్తి చూడకుండా దాని పక్కనే ఉన్న చిరు వ్యాపారస్తుల వ్యాపారాన్ని ధ్వంసం చేశారు. మాజీ పోలీసు ఉన్నతి అధికారి అక్రమంగా సెట్ బ్యాక్ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మిస్తున్న కనీసం దాన్ని పట్టించుకోరే పేదల ఇండ్లు వ్యాపార సంస్థలు అంటే ఇంత చిన్నచూపా అని చిరు వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగిస్తే చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరికీ ఒకే విధంగా ఫుట్ పాత్ ఆక్రమణల పేరుతో తొలగించాలని కానీ మాపై కక్షగట్టి కేవలం చిరు వ్యాపారస్తుల వ్యాపారాలను మాత్రమే తొలగించి బంగ్లాల జోలికి వెళ్లకపోవడం పై సర్వత్ర ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని మాపై ఇంత కక్ష ఎందుకని అదే హైకోర్టు ప్రజా ప్రతినిధుల అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవద్దని చెప్పిందా అని ప్రశ్నిస్తున్నారు. కాగా కూల్చివేతలు జరుగుతున్న సమయంలో అక్కడే ఉన్న స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ రవి చారి ఏమి చేయని నిస్సహాయ స్థితిలో ఉండిపోవాల్సి వచ్చింది. ఒక సందర్భంలో స్థానికులు కార్పొరేటర్ పై విమర్శలు చేసినట్లు తెలిసింది.

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పురానాపూల్ నుండి శివాజీ పూల్ అఫ్జల్‌గంజ్ వరకు నిర్వహించిన ఉరేగింపు

సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలు..తస్మాత్ జాగ్రత్త! : సజ్జనార్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు.ఈ మేరకు ఆయన గురువారం ఎక్స్ వేదికగా కీలక వివరాలు వెల్లడించారు. ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్లలో వెతకడం మనకు అలవాటు..అయితే, ఈ అలవాటే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోందిన తెలిపారు. సెర్చ్ ఇంజిన్లలో టాప్‌లో కనిపించే వెబ్‌సైట్లు లేదా 'స్పాన్సర్డ్' అని ఉన్న లింకులు అన్నీ సురక్షితమైనవి కావని గుర్తించాలన్నారు. కేవలం సెర్చ్ ఫలితాల్లో పైన కనిపించినంత మాత్రాన అది అసలైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం...

సైబర్ ముఠాలు ఇప్పుడు అధునాతన "సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్" (ఎస్ఈవో) పద్ధతులను, పెయిడ్ యాడ్స్‌ను ఆసరాగా చేసుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ పోర్టల్స్, బ్యాంకులు, ప్రముఖ ఈకామర్స్ సంస్థల పేర్లతో అచ్చం అసలైన వాటిని పోలి ఉండే 'ఫిషింగ్' వెబ్‌సైట్లను సృష్టిస్తున్నాయని తెలిపారు. వీటిని సెర్చ్ రిజల్ట్‌లో అగ్రస్థానంలో ఉండేలా జాగ్రత్త పడుతున్నాయని, వినియోగదారులు కస్టమర్ కేర్ సంబర్ల కోసం లేదా పేమెంట్ సర్వీసుల కోసం వెతికినప్పుడు, ఈ నకిలీ లింకులు పైన కనిపిస్తాయని తెలిపారు. అవి నిజమేనని సమ్మి క్లిక్ చేయగానే మోసం మొదలవుతుందని సూచించారు. వివరాలు ఇచ్చారో.. విలవిలలాడాల్సిందే! ఈ నకిలీ వెబ్‌సైట్లలోకి వెళ్లిన వెంటనే మీ వ్యక్తిగత వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌ల్లు లేదా బ్యాంకింగ్ వివరాలను నమోదు చేయమని అడుగుతారని అన్నారు. ఒకసారి మీరు ఆ సమాచారాన్ని ఇస్తే, క్షణాల్లో మీ ఖాతా ఖాళీ అయిపోతుందని తెలిపారు. కేవలం ఆర్థిక నష్టమే కాకుండా, మీ పేరిట ఉన్న డాక్యుమెంట్లను దొంగిలించి "ఐడెంటిటీ థెఫ్ట్"కు పాల్పడే అవకాశం కూడా ఉందని సీపీ హెచ్చరించారు.

రక్షణ మార్గాలు ఇవే...

యూఆర్ఎల్ చెక్ చేయండి. వెబ్‌సైట్ అడ్రస్‌ను క్షుణ్ణంగా పరిశీలించండి. స్పెల్లింగ్ చిన్న తేడా ఉన్నా అది నకిలీదని గుర్తించాలి.నేరుగా టైప్ చేయండి. సెర్చ్ ఇంజిన్లలో వెతకడం కంటే, అధికారిక వెబ్‌సైట్ చిరునామా తెలిస్తే నేరుగా అడ్రస్ బార్‌లో టైప్ చేయడం సురక్షితం యూఆర్ ఎల్ చెక్ చేయండి. వెబ్‌సైట్ అడ్రస్‌ను క్షుణ్ణంగా పరిశీలించండి. స్పెల్లింగ్ చిన్న తేడా ఉన్నా అది నకిలీదని గుర్తించాలి. సెర్చ్ రిజల్ట్స్‌పాన్సర్డ్ లేదా అడ్ అని ఉంటే వాటిని క్లిక్ చేసేటప్పుడు రెట్టింపు అప్రమత్తత అవసరం.ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయండి లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయండి.

భూసేకరణ పేరుతో ప్రజలను వేధించడం ఆపాలి : కార్తిక్‌రెడ్డి

- ఎఫ్‌టిఎల్ పేరుతో నదీపరీవాహక ప్రాంతానికి ఎలా నోటీసులిస్తారు?
- సర్కారుకు చేతనైతే ముందు మూసీని శుద్ధి చేసి చూపాలి

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఇంచార్జి కార్తికెరెడ్డి.

నార్సింగి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మూసీ అభివృద్ధి పేరుతో పేద ప్రజలను అవస్థల పాలు చేస్తామంటే బీఆర్ఎస్ ప్రజలకు అండగా నిలబడి ఉద్యమిస్తుందని ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తిక్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ కు భూసేకర చేయడానికి అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఆర్డీఓ వెంకట్‌రెడ్డి నేతృత్వంలో కిస్మత్‌పూర్‌లోని రాజేంద్రనగర్ సర్కిల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం మానేసి, మేమూ ఏదో కట్టామని చెప్పుకునేందుకు ఈ మూసీ ప్రాజెక్టును ముందుకేసుకుందని విమర్శించారు. భూసేకరణ పేరుతో బాధిత ప్రజలకు అధికారులు ఇస్తున్న నోటీసులే తప్పుగా ఉన్నాయన్నారు. చెరువులు, కుంటలకు ఎఫ్‌టిఎల్‌లు ఉంటాయని, నదులకు ఎఫ్‌టిఎల్స్ ఉండవని, వరద లేవల్స్ ఉంటాయన్నారు. అధికారులను ఈ విషయంపై తాను సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగితే సమాధానం ఇవ్వలేదన్నారు. అధికారులు సర్కారు పెద్దల ఆదేశాలకు తలొగ్గి ఈ పని చేయాల్సి వస్తుందని, వాస్తవానికి వారికి కూడా ఈ పని చేయడం ఇష్టం లేదన్నారు. కిస్మత్‌పూర్, దర్గా, హిమాయత్ సాగర్ గ్రామాలలో చాలా మంది పేద ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బులతో ప్లాట్లు కొన్నారని, చాలా మంది తాతల కాలం నుంచి వచ్చిన భూములలో సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ మూసీ ప్రాజెక్టుతో ప్రజలకు ఎలాంటి మేలు జరుగదన్నారు. సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే ముందు మూసీలోకి డ్రైనేజిని కలువనివ్వకుండా ఆపాలని, నీటిని శుద్ధి చేసి పారించి చూపాలని సవాల్ చేశారు. ఈ ప్రాంతంలో రూ.75.లకు గజం ధర పలుకుతుంటే బాధితులకు రూ.25.వేలు ఇస్తామనడం ఏమిటని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంను కుక్కలు చింపిన విస్తరిలా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆర్డీఓ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పారదర్శకంగా భూ సేకరణ చేయడం జరుగుతుందన్నారు. బాధిత ప్రజలు తమ అభ్యంతరాలు తెలిపితే వాటిని పరిశీలిస్తామని, తగు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు రాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతనతో గడపండి

ఖర్జూరంతో ఉపవాస దీక్షను విరమిస్తున్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసం తొలి రోజున పాతబస్తీ రియాసత్‌నగర్‌లో జరిగిన ఇఫ్తార్‌కు చాంద్రాయణగుట్ట శాసనసభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ హాజరైయ్యారు. ఖర్జూరం ఆరగించిన తన దీక్షనవిరమించారు. మాజీ కార్పొరేటర్ సలీం బేగ్ వివిధ రకాల పండ్లను అందజేశారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సైతం స్థానికులకు పండ్లను, ఎండు ఫలాలను అందజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతనతో గడపాలని సూచించారు. స్థానికులు ఎమ్మెల్యేకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు.

జూబ్లీహిల్స్‌లో గొలుసు చోరికి పాల్పడిన జంట అరెస్ట్

అరెస్ట్ అయిన నరేంద్ర

అరెస్ట్ అయిన రేవతి

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి సమీపంలో గొలుసు చోరీ పాల్పడిన యువ జంటను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం... మాదాపూర్ లోని పీజీ హాస్టల్లో నివసించే సాఫ్ట్వేర్ ఉద్యోగి కడపల మానస జూబ్లీహిల్స్ లోని తన కార్యాలయానికి వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఒక యువ జంట ఆమె మెడలోని 1.3 తులాల బంగారు గొలుసును తెంపుకొని పరారయ్యారు. సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఇద్దరు నిందితులు ద్విచక్ర వాహనంపై ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్తున్నట్లు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో గుంటూరు జిల్లా పెట్లూరి వారి పాలెం గ్రామానికి చెంది సనత్ నగర్ ప్రాంతంలో నివసించే గిద్దల నరేంద్ర అలియాస్ నాని (23), అతనితోపాటు బైకు వెనక కూర్చున్న తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని జగన్నాధపురం ప్రాంతానికి చెంది సనత్ నగర్ లో నివసించే సిహెచ్ రేవతి (33) ఉన్నారు. వీరిద్దరు ఒకేచోట కలిసి నివసిస్తున్నారు. ఆర్థిక అవసరాల కోసం వీరు గొలుసు దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. నిందితుల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

పట్టుబడిన నిందితులు, స్వాధీనం చేసుకున్న నగదు, ఆభరణాలు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (గోల్కొండ జోన్), బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా నగరంలోని పలు ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్ప డుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.28,61, 732 విలువైన బంగారు-వెండి ఆభరణాలు, నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. బం జారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, దబీర్‌పుర, తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని నిందితులు దొంగతనాలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టైన వారిలో తంజీమ్ జాకీర్ అలీ అలియాస్ తంజీమ్ అలీ (30), మొ హమ్మద్ సద్దాం (32), షానవాజ్ అలియాస్ షానవాజ్ ఖాన్ (29) ఉన్నారు. వీరంతా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. నిందితులు ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాద్‌కు చేరుకుని తలాబ్ కట్టలో నివాసం ఉంటూ, తొలుత ఒక ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి, ఐరన్ రాడ్లు, స్క్రూడ్రైవర్‌లతో తాళాలు పగులగొట్టి పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగిలించిన సొత్తులో కొంత భాగాన్ని హైదరాబాద్‌లో దాచి, మరి కొంతను యూపీలోని బంధువుకు విక్రయానికి పంపినట్లు దర్యాప్తులో గుర్తించారు. టాక్ ఫోర్స్ అదన పు డీసీపీ ఎం. ఇక్బాల్ సిద్దిఖీ పర్యవేక్షణలో, గోల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆర్. వెంకటేష్, బంజారాహిల్స్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ షేక్ కవి ఉద్దీన్, ఎస్ఐ కె. వెంకటం మణులు ఈ దొంగలను పట్టు కోవడంలో కీలక పాత్ర పోషించారు.

బిల్డింగ్‌పై నుండి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

-ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక

ఆత్తాపూర్ ఫిబ్రవరి19, ప్రభాతవార్త : ఇంటర్ విద్యార్థిని బిల్డింగ్‌పై నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారం...భవాని కాలనీలోని శ్రీ వైష్ణవి మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థిని రితిక ఇంటర్ సెకండ్ ఇయర్ చదవుతుందని గురువారం కళాశాలకు వచ్చిన విద్యార్థిని కళాశాల బిల్డింగ్ మూడో ఫ్లోర్ నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.దింతో త్రీవంగా గాయాలు అవ్వడంతో వెంటనే బాలికను స్థానిక ఆస్పత్రికి తరలించగా సిరియస్‌గా ఉందని డాక్టర్లు తెలిపడంతో అక్కడి నుండి మరో ఆస్పత్రికి తరలించారు.అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు టీచర్ల వేధింపులా లేక కుటుంబ సభ్యులతో గోడవ నా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

ఛత్రపతి శివాజీ నేటి యువతకు స్ఫూర్తిదాయకం

ఛత్రపతి శివాజీకి నివాళులు అర్పిస్తున్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

నిజాంపేట్ డివిజన్ పరిధి ఇందిరమ్మ కాలనీ ఫేస్3 బస్తీలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న సిపిఐ నాయకులు

ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి తదితరులు

కవాడిగూడలోని బండానగర్‌లో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దోమలగూడ ఏసీపీ యాదగిరి తదితరులు

పురానాపూల్ దర్వాజమైసమ్మ ఆలయం వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్నకె. ఎం. గురుచరణ్, ప్రభాకర్, మహేందర్‌లు

ఛత్రపతి శివాజీ మహారాజ్ ర్యాలీ పాల్గొన్ని పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకులుఆర్వీ మహేందర్‌కుమార్

బాలానగర్ జై శ్రీరామ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

దీనబంధు కాలనీలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

అంజయ్యనగర్‌లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముత్తోజు ఆమని తదితరులు

శివాజీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మహేష్ యాదవ్

శివాజీ విగ్రహం వద్ద చింతల రాంచంద్రారెడ్డి.

ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

బిజెపి బాగ్ లింగంపల్లి డివిజన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థ సారథి

ఘాన్సీ బజార్‌లో జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, ఘాన్సీ బజార్ యువసేనా ప్రతినిధులు



కొంపల్లి సర్కిల్ పరిధి పోచమ్మ బస్తీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

వివేకానందనగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ మాదవరం కాంతారావు.

ఖానాపూర్ గ్రామంలో ఛత్రిపతి శివాజీ జయంతి వేడుకలు జరుపుకుంటున్న స్థానికులు

మణికొండలో జరిగిన శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

చాంద్రాయణగుట్ట గాంధీ విగ్రహం వద్ద శివాజీ మహారాజ్ చిత్రపటానికి ఇన్‌స్పెక్టర్ గోపితో కలిసి నివాళులర్పిస్తున్న స్థానిక యువకులు

మైలార్ దేవ్ పల్లి, బృందావన్ కాలనీలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వలు శివాజీ విగ్రహాలను సందర్శించి నివాళులర్పిస్తున్న ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు

దక్షిణ క్షేత్రీయ ప్రసిక్షణ కార్యాశాలలో పాల్గొన్న మహిళ మోర్చా నేత పద్మ

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః

దక్షిణ క్షేత్రియ ప్రసిక్షణ అంశంపై నిర్వహించిన ప్రముఖ ట్రైనింగ్ వర్క్‌షాప్-2026 కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలు డాక్టర్ పద్మ వీరపనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంస్థాగత బలోపేతం, మహిళా నాయకత్వ అభివృద్ధి, సామాజిక సేవలో సమర్థత పెంపు వంటి అంశాలపై ప్రసంగించారు. బీజేపీ మహిళా మోర్చా జాతీయ నాయకురాలిగా, అలాగే బీజేపీ మహిళా మోర్చా తమిళనాడు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జిగా ఉన్న డా. పద్మ వీరపనేని, క్షేత్రస్థాయిలో శిక్షణకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. కార్యకర్తలు ప్రజలతో మరింత సమీపంగా పనిచేసి, పార్టీ విధానాలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతనాయర్.

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః

భారతీయ విద్యా భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాల (బీవీబీఏ ఆర్ఆర్ఎస్) పాఠశాలలో 2026 సంవత్సరానికి సంబంధించిన కిండర్‌గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు ఆకర్షణీయమైన వేషధారణలో పాల్గొని సంగీతం, నృత్యం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత నాయర్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలను ప్రశంసిస్తూ, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల అంకితభావం, కృషిని అభినందించారు. విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేసిన సేవలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, క్యాప్స్ ధరించి వేదికపైకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. గౌన్లు, క్యాప్స్‌లో చిన్నారులు ఎంతో అందంగా కనిపించారు.

గానకోకిల సుశీలకు క్రౌన్ ఆఫ్ ది మ్యూజిక్ బిరుదు ప్రధానం

చిక్కడపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) : నటభూషణ్ స్వర్గీయ శోభన్ బాబు 90వ జయంతి వేడుకలను పురస్కరించుకుని శృతిలయ ఫౌండేషన్ , సీల్ వెల్ కార్పొరేషన్ , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 21 న చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో గానకోకిల పి. సుశీలకు క్రౌన్ ఆఫ్ ది మ్యూజిక్ 2026 బిరుదు ప్రధానం చేయబోతున్నట్లు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి, ప్రముఖ గాయని ఆమనీ వివరించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్తా అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై పురస్కారాన్ని ప్రదానం చేస్తారన్నారు. సభను ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం ప్రారంభిస్తారని, కార్యక్రమంలో సీర్వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు, శృతిలయ చైర్మన్ డా. బొక్క భీమిరెడ్డి, శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ రామకృష్ణ, అధ్యక్షుడు పద్మారావు, ప్రధాన కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రి, ప్రముఖ పాత్రికేయులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొంటారన్నారు. గాయని ఆమనీ స్వర సారధ్యంలో "రాజువయ్య మహారాజువయ్య శోభన్ బాబు సినీ హిట్స్" పేరుతో సినీ సంగీత విభావరి ఉంటుందని తెలిపారు.

కిషన్‌బాగ్ పార్కులో వెలగని లైట్లు
- ఇబ్బందుల పాలవుతున్న ప్రజలు

చీకటిలో కిషన్‌బాగ్ పార్కు

చార్మినార్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని కిషన్‌బాగ్ పార్కులో విద్యుత్‌దీపాలు వెలగనందున ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. కిషన్‌బాగ్‌లో లక్షలాది రూపాయలతో ప్రభుత్వం పార్కును ఏర్పాటు చేసింది. కొంత కాలం నుంచి పార్కులోని కొన్ని లైట్లు వెలగక పోవటంతో పార్కు చీకటిగా ఉంటున్నది. చెడిపోయిన విద్యుత్ లైట్లకు మరమ్మతులు చేయాలని పలు మార్లు సంబంధిత అధికారులకుఫిర్యాదులు చేసినప్పటికి ఫలితం లేకపోయిందని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ రోజు సాయంత్రం వేళల్లో కిషన్‌బాగ్, నంది ముస్లాయిగూడ, ఎన్‌పినగర్, మారుతీనగర్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందినవృద్ధులు, మహిళలు, పిల్లలు కిషన్‌బాగ్ పార్కింగ్‌కు వాకింగ్‌కు వస్తుంటారు. లైట్లు వెలగనందున పార్కులో చీకటిఉండటంతో వాకింగ్‌కు వచ్చే వారంత తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. పార్కు లైటింగ్ సమస్యపై పలు మార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవటం లేదని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో చీకటిలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులువెంటనే స్పందించి కిషన్‌బాగ్ పార్కులో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపకారవేతనాల మంజూరుకై ఆధార్ సీడింగ్ తప్పనిసరి
-బి.సి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆశన్న

హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద నమోదు చేసుకున్న బి.సి. అలాగే ఇ.బి.సి. విద్యార్థుల ఉపకారవేతనాల మొత్తం విడుదలకై బ్యాంక్ ఖాతాలను ఆధార్ నంబర్ తో సీడ్ చేయడం తప్పనిసరి అని, ఈ ప్రక్రియను సంబంధిత బ్యాంక్ బ్రాంచి పోర్టల్, అనగా ద్వారా పూర్తి చేయాలని బిసి సంక్షేమశాఖ ఉప సంచాలకులు జి.ఆశన్న తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పిజి, ప్రొఫెషనల్, ఇంజనీరింగ్ అలాగే ఇతర కళాశాలల ప్రిన్సిపాల్స్ అందరూ వారి కళాశాల విద్యార్థులకు ఈ సమాచారం అందేలా కళాశాల నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని, దీనిని అత్యవసరంగా పరిగణించగలరని కోరారు. అలాగే ఉపకారవేతనాల మంజూరి కొరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినదని కావున 2025-26 విద్యా సంవత్సరునకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థుల దరఖాస్తు ఫారాలకు సంబందిత ధృవీకరణ పత్రాలను జతపరిచి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, హైదరాబాద్ కార్యాలయం నందు సమర్పించవలసినదిగా కళాశాల ప్రిన్సిపల్స్‌లకు ఒక ప్రకటనలో తెలియజేశారు.

చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా రాంబాబు

చార్మినార్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత కీలకమైన చార్మినార్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా టంగుటూరి రాంబాబు నియమితులయ్యారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆకుల రమేష్ ఫిల్మ్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎస్‌బి నుంచి చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా టి. రాంబాబు బదిలీపై వచ్చారు. చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన టి. రాంబాబు మాట్లాడుతూ పాతబస్తీలో శాంతి భద్రతలకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా 2009-10 బ్యాచ్‌కుచెందిన రాంబాబు హుస్సేనీఆలం, మహాంకాళీ, అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన రాంబాబు నగరంలోని సిఐడి, హబీబ్‌నగర్, మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఎస్‌బి నుంచి చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు. చార్మినార్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాంబాబును పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐలు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

పారిశుద్ధ్యంపై యుద్ధం
పొద్దున్నే ఫీల్డ్‌లోకి జోనల్ కమిషనర్లు
విస్తతంగా తనిఖీలు ..క్షేత్రస్థాయిలో పరిశీలన

రాజేంద్రనగర్‌లో పర్యటిస్తున్న జోనల్ కమిషనర్ అనురాగ్‌జయంతి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో స్వచ్ఛతను మరింత మెరుగుపరిచేందుకు జిహెచ్ఎంసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. తెల్లవారుజాము నుంచే అధికారులు క్షేత్ర తనిఖీలు నిర్వహిస్తూ జోన్లు, సర్కిల్ ల పరిధిలో పారిశుద్ధం మెరుగుపరిచేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. గురువారం ఖైరతాబాద్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ జోన్లలో జోనల్ కమిషనర్‌లు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు. మెమన్ కాలనీ, శివరాంపల్లి, మహాస్తాన్ నగర్, సీబీఐ కాలనీ ప్రాంతాలను అధికారులు సందర్శించారు. వీధుల క్లీనింగ్, చెత్త సేకరణ, కాలువల డీసిల్టింగ్, రహదారుల పరిస్థితి, పబ్లిక్ ప్లేస్ ల క్లీనింగ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావంతంగా చేపట్టాలన్నారు. లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని క్షేత్ర సిబ్బందినీ ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, పౌర సదుపాయాలను, కమ్యూనిటీ ఆస్తులను పరిరక్షించాలని జీహెచ్ఎంసీ పౌరులకు విజ్ఞప్తి చేసింది

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగం

బాగ్ లింగంపల్లి డివిజన్ అచ్చయ్య నగర్‌లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఛాతిరి పార్థసారథి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) : బాగ్ లింగంపల్లి డివిజన్ పరిధిలోని అచ్చయ్య నగర్‌లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఛాతిరి పార్థసారథి ఆధ్వర్యంలో గురువారం పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఒక్యులస్ నేత్ర వైద్యశాల సహకారంతో జరిగిన ఈ శిబిరంలో పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై కంటి వైద్య పరీక్షలను చేయించుకుని వైద్యుల సలహాలను తీసుకున్నారు. ఈ శిబిరంలో కంటి శుక్లాల పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం అవసరమైన వారిని గుర్తించడం, మరియు ఇతర కంటి సంబంధిత సమస్యలకు నిపుణులైన వైద్యులు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాగ్ లింగంపల్లి డివిజన్ నాయకులు బెజవాడ రవిందర్, కర్ణం బాబు తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.

జన్యు పరిశోధనలలో అద్భుతమైన వృత్తి అవకాశాలు : శాస్త్రవేత్త డా. కుమారస్వామి తంగరాజ్

చిక్కడపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : జన్యు పరిశోధనలలో అద్భుతమైన వృత్తి అవకాశాలు ఉన్నాయని పద్మశ్రీ పురస్కార గ్రహీత, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ , సీనియర్ శాస్త్రవేత్త డా. కుమారస్వామి తంగరాజ్ అన్నారు. గురువారం చిక్కడపల్లి అరోరా కళాశాల ఆధ్వర్యంలో "ఏ డీఎన్ఏ డైలాగ్ జన్యు శాస్త్ర పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు జెనెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది. జీవ విజ్ఞాన శాస్త్ర రంగంలో జరుగుతున్న అత్యాధునిక పరిశోధనలు, ఆవిష్కరణలపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన డా. కుమారస్వామి తంగరాజ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. జన్యు పరిశోధనలలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. ఆధునిక విజ్ఞానంతో సమాజానికి మేలు చేసే పరిశోధనల వైపు విద్యార్థులు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రముఖ విద్యావేత్తలు డా. సుమన్ లత, డా. అనురాధ ఉడిముడి తమ అమూల్యమైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ప్రస్తుత పరిశోధనా ధోరణులు, ఉన్నత విద్యలో ఉన్న అవకాశాలు మరియు అంతర్జాతీయ స్థాయిలో

కార్యక్రమంలో పాల్గొన్న పద్మశ్రీ పురస్కార గ్రహీత, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ , సీనియర్ శాస్త్రవేత్త డా. కుమారస్వామి తంగరాజ్

శాస్త్రవేత్తలుగా ఎదిగే మార్గాలను వారు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.సి. అజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి ప్రయోగాత్మక వేదికలను కల్పించడం వల్ల వారిలో దూరదృష్టి పెరుగుతుందని పేర్కొన్నారు. ఏ డీఎన్ఏ డైలాగ్" కార్యక్రమం జీవ విజ్ఞాన శాస్త్ర కొత్త దిశలను చూపిస్తూ, విద్యార్థుల్లో పరిశోధనపై పట్టుదల మరియు నిబద్ధతను పెంచిన ఒక విజయవంతమైన శాస్త్రీయ వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీలను అభివృద్ధి పరచాలన్నదే నా సంకల్పం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
-సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

అత్తాపూర్ ఫిబ్రవరి19, ప్రభాతవార్త :

అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని రాజేంద్రనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని మధుబన్ కాలనీ, దుర్గా నగర్, లక్ష్మి గూడా కాలనీ లలో 2.13 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని

అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనంజయ్, నాయకులు సరికొండ వెంకటేష్, అత్తాపూర్ డిసి, ఈఈ కాలనీ వాసులు, పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి చీరెల పంపిణీ

గాయత్రినగర్‌లో శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేస్తున్న మాజీ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జిహెచ్ఎమ్‌సి శానిటేషన్ సిబ్బందికి మాజీ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. నియోజక వర్గంలోని ప్రజలందరికి ఎప్పటికపుడు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు నాయకత్వంలో నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. ఎల్లపుడు ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా ఆయన ముందుకు వెళుతున్నారని ఆయన జన్మదిన వేడుకలను కూడా నిర్వహించుకునే భాగంలో సేవా కార్యక్రమాలు జరుపుకోవడం తమకెంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నాగుల సత్యం, జాహేద్ షరీఫ్, జ్ఞానేశ్వర్, సంజీవ, బొల్లు శ్రీనువాసరావు, కృష్ణారావు, రోనంకి జగన్నాథం, కొండల్‌రెడ్డి, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, లక్ష్మమ్మ, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సొంత ఇంట్లోనే దొంగతనం..
-పెళ్లి భయంతో కట్టుకథ అల్లి అడ్డంగా బుక్కైన నిందితుడు!

చిక్కడపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఇంట్లో దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసి, వారినే తప్పుదోవ పట్టించాలని చూసిన ఓ నిరుద్యోగ బీటెక్ పట్టభద్రుడి అసలు రంగు బయటపడింది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ వింత చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి, నిందితుడిని గురువారం అరెస్ట్ చేశారు. చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, ఇన్స్పెక్టర్ మల్లేశం తెలిపిన వివరాలు ప్రకారం. చిక్కడపల్లి అలేఖ్య ఎస్టేట్‌లో నివసించే భాస్కర్ ప్రమోద్ ముల (32) అనే వ్యక్తి 2014లో బీటెక్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అయితే అక్కడ చదువు మధ్యలోనే ఆపేసి తిరిగి వచ్చాడు. బెంగళూరులో ఉన్న సమయంలో విలాసవంతమైన జీవనశైలికి అలవాటుపడి క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్ల రూపంలో భారీగా అప్పులు చేశాడు. దీంతో దొంగతనం వెనుక అసలు కథ పై స్థానిక పోలీసులు ఆరా తీశారు. తను చేసిన అప్పులు తీర్చడానికి తన సొంత నానమ్మ, కుటుంబ సభ్యుల బంగారాన్ని 2024 నుంచి దొంగిలిస్తూ వచ్చాడు. అలా కాజేసిన 80 గ్రాముల బంగారాన్ని హెచ్ డి ఎఫ్ సి, ఎస్ బి ఐ , ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ. 4,60,000 నగదు పొందాడు. అయితే, ఇటీవల తన అన్నయ్య పెళ్లి నిశ్చయం కావడంతో, ఇంట్లోని నగలను బయటకు తీయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. తన దొంగతనం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో నిందితుడు ఫిబ్రవరి 9న తన పెంట్ హౌస్‌లో దొంగతనం జరిగినట్లుగా ఒక డ్రామా ఆడాడు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి

వివరాలు వెల్లడిస్తున్న చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, ఇన్స్పెక్టర్ మల్లేశం

బంగారం, వెండి ఎత్తుకెళ్లారని భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన చిక్కడపల్లి పోలీసులు 360 డిగ్రీల కోణంలో విచారణ చేపట్టగా, ఫిర్యాదుదారుడి మాటల్లో పొంతన లేకపోవడాన్ని గమనించారు. లోతుగా విచారించడంతో తన పాపాన్ని తానే ఒప్పుకున్నాడు. ఆధారాలను మాయం చేసేందుకు కొన్ని వెండి వస్తువులను మూసీ నాలాలో పడేసినట్లు అంగీకరించాడు. నిందితుడి నుంచి రూ. 12 లక్షల విలువైన 3 తులాల బంగారు ఉంగరాలు

అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట్ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబర్‌పేట్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులు, రాబోయే అనుమతులు, ఆమోదం పొందవలసిన కొత్త ప్రతిపాదనలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హైడ్రా డిఈఈ మోహన్, జిఎం శ్రీధర్, డిజిఎం విష్ణువర్ధన్, ఎస్ఈ ఆశాలత, ఎస్ఎన్‌డిపి వరలక్ష్మి, డిఈ రఘు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో బౌద్ధ బిక్షువుల శాంతి యాత్ర

బౌద్ధ బిక్షువులను సత్కరిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ప్రపంచ విశ్వశాంతిని కాంక్షిస్తూ గగన్ మాలీక్ ఫౌండేషన్ అధ్యక్షుడు మాలీక్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 3వ దమ్మ పాదయాత్రను బుధవారం రాత్రి నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా మారేడ్‌పల్లి షెనాయ్ గ్రౌండ్‌లో మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి,ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ నర్సింగ్ కళాశాల విద్యార్థినీలు వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మహేంద్రహిల్స్ బుద్ధ పాల బంతె,బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు బాలక్రిష్ణ, కె.కె.రాజు, సికింద్రాబాద్ అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో సాయన్న సేవలు మరువలేనివి : గజ్జెల నాగేశ్

పికెట్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమ నేత గజ్జెల నాగేశ్ తెలిపారు. సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పికెట్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గజ్జెల నాగేశ్ మాట్లాడుతూ 5 పర్యాయాలు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా నియోజకవర్గం ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఏ.ఎల్.ఆనంద్, పి.కిరణ్‌కుమార్ ,పెంట శ్రీహరి, సంతోష్, సత్య నారాయణ గౌడ్, జాన్సీ, మాధురి, జోడిబ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : ప్రేమ కుమార్

రక్తదాతలను అభినందిస్తున్న ప్రేమ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త
రక్తదానం ప్రాణదానంతో సమానం, ఇది సాటి మనిషికి మీరు ఇచ్చే వెలకట్టలేని బహుమతి అని కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. ఛత్రపతి ధర్మరక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణుగోపాల్ ఆహ్వానం మేరకు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలలో భాగంగా ముసాపేట్, గూడ్స్ షెడ్ రోడ్‌లోని పినాకిల్ క్యాంపస్‌లో జరిగిన రక్తదాన శిబిరానికి ప్రత్యేక అతిథిగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. తల సేమియా సికిల్ సెల్ సొసైటీ డైరెక్టర్ రత్నావళి, పినాకిని గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ వై శ్రీదేవిలు విచ్చేసి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రేమ కుమార్‌ని నిర్వాహకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, స్వాభిమానమే మనకు ఆదర్శం అని యువత దేశభక్తితో, నైతిక విలువలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్ పండ్లు అందజేశారు. ఒక రక్తదానం ద్వారా 3 మంది ప్రాణాలను రక్షించే అవకాశం ఉంటుందనీ తలసేమియా, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు వంటి అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరం అని యువతను, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, బొగాది వెంకటేశ్వరరావు, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, చత్రపతి ధర్మ రక్షణ సేన ఉపాధ్యక్షులు గాలి అనిత, తాండూర్ సునీత, తాండూర్ శ్రీనివాసరాజు, నాగేశ్వర్ గుప్తా, పవన్, లక్ష్మీ పాల్గొన్నారు.

హైటెన్షన్ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్

పనులను పరిశీలిస్తున్న జితేందర్‌నాథ్

అల్వాల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: హైటెన్షన్ రోడ్డు పనులను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. సుమారు నాలుగున్నర కోట్లు వ్యయంతో విబిఆర్ గార్డెన్స్ నుంచి పంచషీల కాలనీ ఎస్ఎన్ రెడ్డి కాలనీ వరకు రోడ్డు నిర్మాణం జరగనున్నది. అభివృద్ధి పనులు నాణ్యమైనవిగా ఉండాలని జితేందర్‌నాథ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, దిడ్ల స్వామి, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

కంటోన్మెంట్ గ్రేటర్‌లో విలీనం అయ్యేంత వరకు ఉద్యమిస్తాం : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కంటోన్మెంట్ ప్రజల ఓటు ద్వారా పతినిధులను ఎన్నుకునే హక్కును హరిస్తూ నామినేటెడ్ వ్యవస్థతో రాచరిక పాలనను కొనసాగిస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్‌లో మర్జర్ చేయాలని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ డిమాండ్ చేశారు. గురువారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద కంటోన్మెంట్ మర్జర్ మూమెంట్ క్రికెట్ టోర్నమెంట్స్‌గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు విలీన స్ఫూర్తిని చాటి చెప్పేందుకు బోయిన్‌పల్లి యువత ఆధ్వర్యంలో కంటోన్మెంట్ మర్జర్ మూమెంట్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్స్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన యువతి,యువకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, క్రికెట్ టోర్నమెంట్స్ అర్గనైజర్ శరత్, వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్,కాంగ్రెస్

బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

సీనియర్ నాయకులు చిర్రబోయిన వైష్ణవి యాదవ్, అల్లాడి గౌరి శంకర్,రాజు యాదవ్, సాయిబాబా యాదవ్, బల్వంత్ రెడ్డి, ఉత్తరయ్య, మారుతీ గౌడ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే. . .
ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతిని పురస్కరించుకొని గురువారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ఛత్రపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్రైస్తవ మైనారిటీ ప్రతినిధులను కోఆప్షన్ సభ్యులుగా నియమించాలి

చిక్కడపల్లి ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త) : రాష్ట్రంలో జరిగిన పురపాలక ఎన్నికలలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్‌గా క్రైస్తవ మైనారిటీకి చెందిన డి. కిరణ్ మిత్రను నియమించడం పట్ల తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిషప్ తిమోతే , గొనె సల్మాన్ రాజ్ హర్షం వ్యక్తం చేసారు. గురువారం చిక్కడపల్లి లోని సంఘం కేంద్ర కార్యాలయంలో సంఘం ఉపాధ్యక్షుడు పి. మెన్నో జోయెల్, ,కోశాధికారి బెనోని రిచర్డ్ , హేమలత , జయకుమార్ , ప్రబోధ్ విల్సన్ , పాస్టర్ కిషోర్ తో కలిసి మాట్లాడారు. ఆయన మాట్లాడారు. రేవంత్ సర్కార్ నేతృత్వంలో ఇది ఒక సానుకూల పరిణామం అని, మైనారిటీల రాజకీయ సాధికారతకు ఈ నిర్ణయం దోహదపడుతుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కౌన్సిల్,

మాట్లాడుతున్న తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిషప్ తిమోతే , గొనె సల్మాన్ రాజ్

కార్పొరేషన్లలో క్రైస్తవ మైనారిటీ ప్రతినిధులను కోఆప్షన్ సభ్యులుగా నియమించాలని, సామాజిక సేవలో చురుగ్గా ఉన్న క్రైస్తవ నాయకులను గుర్తించి, వారికి స్థానిక పరిపాలనలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

ఎర్త్ మూవర్స్ అందరూ విధిగా నిబంధనలు పాటించాలి : నార్సింగి ఎసిపి రమణాగౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఎర్త్ మూవర్స్ అందరూ విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని నార్సింగి ఏసీపీ రమణాగౌడ్ పేర్కొన్నారు. గురువారం నార్సింగి ఏసీపీ కార్యాలయంలో టిప్పర్స్, ట్రాక్టర్స్ ఓనర్లు, డ్రైవర్లందరిని పిలిపించి భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణాగౌడ్ మాట్లాడుతూ డ్రైవర్లు అందరూ తప్పకుండా లైసెన్సు, ఆర్‌సి, ఇన్సూరెన్స్‌లను కలిగి ఉండాలని సూచించారు. వాహనాలలో నిండుగా బండరాళ్లు, మట్టి, కంకరలను వేసుకొని వెళ్లే సమయంలో ఖచ్చితంగా అవి కింద పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మట్టిపై ఎలాంటి కవర్ లేకుండా రోడ్డుపై వెళ్తే గాలికి వెనుక వైపున వస్తున్న వాహనదారుల కళ్లల్లో ఆ మట్టి పడే ప్రమాదం ఉందని, అలాగే పెద్ద పెద్ద బండరాళ్లను తరలించే టిప్పర్లు వెనుక వైపు మూత పెట్టకపోవడం అత్యంత ప్రమాదకరం అన్నారు. వేస్ట్ మెటీరియల్స్‌ను ఎక్కడ పడితే అక్కడ రోడ్ల పక్కన వేస్తే కఠిన చర్యలు

నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఎర్త్ మూవర్స్‌తో సమావేశం నిర్వహించిన ఏసీపీ రమణాగౌడ్.

తీసుకుంటామని, వాహనాలను సీజ్ చేస్తామని, డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. చెత్తను జీహెచ్ఎంసి అధికారులు సూచించిన డంపింగ్ యార్డుల్లోనే వేయాలని ఏసీపీ రమణాగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ డిసి కృష్ణమోహన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి, యం.బాల్‌రాజ్, గణేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్నకు నివాళి

బోయిన్‌పల్లిలో దివంగత ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ బోర్డు సభ్యులు తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే దివంగత సాయన్న 3వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం బోయిన్‌పల్లిలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, ప్యారసాని శ్యామ్, లోకనాధం, నళిని కిరణ్, అనితా ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

బౌద్ధ బిక్షువులకు స్వాగతం పలికిన క్రిస్టియన్లు

వైఎంసీఏ బౌద్ధ బిక్షువులకు స్వాగతం పలుకుతున్న జయాకర్ డెనియల్, దీపక్ జాన్ తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ బౌద్ధ బిక్షువులు కర్ణాటక నుంచి ప్రారంభించిన శాంతి యాత్రకు బుధవారం రాత్రి సికింద్రాబాద్ వైఎంసీఏకు చేరుకున్న థాయిలాండ్, భారతదేశానికి చెందిన వంద మంది బౌద్ధ బిక్షువులకు వైఎంసీఏ అధ్యక్షులు జయాకర్ డెనియల్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ జాన్‌లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్,సిక్కు,ముస్లిం,హిందూ అన్ని రకాల మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించండి
: మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

జడ్‌సితో చర్చిస్తున్న శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:
స్టాండింగ్ కమిటీ ఆమోదం పొంది అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మల్కాజిగిరి జోన్ జడ్‌సిని అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం ఆమె జడ్‌సి సంచిత్‌ను కలిసి ఫాగింగ్, బాక్స్ డ్రైన్ పనులుతో పాటుగా సిసి రోడ్లు, వీధి దీపాలు, రాజీవ్ వీకర్ సెక్షన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు సంబంధించి సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

వాసవి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి కాలనీలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ హామీ ఇచ్చారు. గురువారం ఓల్డ్ వాసవి నగర్‌లో కమ్యూనిటీ హాల్ కాలనీ పెద్దలు,విశ్రాంత ఉద్యోగులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాలనీలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నాగేశ్వర్ రావ్, ప్రతినిధులు అజయ్, సుధాకర్, రేపాల వెంకటేశ్వర్లు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ దేవాలయం హుండీ లెక్కింపులో రూ.34 లక్షలు ఆదాయం : ప్రభాకర్ యాదవ్

సికింద్రాబాద్ గణేష్ దేవాలయం హుండీ లెక్కిస్తున్న దృశ్యం

కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:
సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీగణేష్ దేవాలయం హుండీ లెక్కింపు గురువారం దేవదాయ శాఖ అధికారులు,ధర్మకర్తలు,భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీల ద్వారా రూ.33 లక్షల 95వేల 387 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్ (అరవింద్ యాదవ్),ఈఓ రామక్రిష్ణలు తెలిపారు. అదే విధంగా అన్నదాన హుండీ ద్వారా రూ. 69 వేల 343 ఆదాయం వచ్చినట్లు ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామక్రిష్ణ, చైర్మన్ ప్రభాకర్ యాదవ్, ధర్మకర్తలు నరేందర్, శ్రీరామ్‌సాయి,జాజుల అంజనేయులు, వేణుగోపాల్ చారి,వందన,నాగమణి, మానీక్ ప్రభు, బిక్షపతి,ఎన్.మల్లేశ్ పాల్గొన్నారు.

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సహేరి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :
పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బోరబండ ఎన్ఆర్ ఆర్‌పురం సైట్ 1 కాలనీలో సహేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ మాజీ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ ఆధ్వర్యంలో గత 11సంవత్సరాలుగా సహేరి ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉపవాస దీక్షలో ఉన్న ప్రతిఒక్కరికి రంజాన్ మాసంలో ప్రతి రోజు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

మాట్రిమోని పేరుతో రూ. 2 లక్షల మోసం

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్తః
నగరంలో మరో వివాహ మోసం సంఘటన వెలుగుచూసింది. బంజారాహిల్స్‌లోని ఇందిరానగర్‌కు చెందిన మక్కల స్వాతి సోదరి కజిన్ సోదరిని శంభు ఘోషల్ అనే వ్యక్తి తెలుగు మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్ ద్వారా పరిచయయాడు. తాను అమెరికాలో నివసిస్తున్నానని చెప్పిన నిందితుడు, భారత్‌కు వస్తూ బంగారం తీసుకు వస్తున్నానని, కస్టమ్స్ చార్జీల పేరుతో డబ్బులు అవసరమని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన బాధితురాలు ఫోన్‌పే ద్వారా దాదాపు రూ. 2 లక్షలు అతనికి బదిలీ చేసింది. పదేపదే డబ్బులు అడుగుతుండటంతో అనుమానం వచ్చిన ఆమె నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెండో రోజు ఉత్సాహంగా తెలంగాణ పోలీసు క్రీడోత్సవాలు

గచ్చిబౌలి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త
సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని పరేడ్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 రెండవ రోజు గురువారం ఉత్సాహంగా సాగింది. బుధవారం రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ క్రీడోత్సవాల్లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన పలు క్రీడల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలు, జోన్లు, కమీషనరేట్లు, ప్రత్యేక దళాల నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీపడుతూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. క్రీడోత్సవాల్లో భాగంగా అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, టీమ్ ఈవెంట్స్ సహా పలు విభాగాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొన్నారు. పోలీసు క్రీడోత్సవాల్లో రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన మహిళా సిబ్బంది పెద్దఎత్తున పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడోత్సవాల్లో పోటీపడుతున్న పలు యూనిట్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంతో సైబరాబాద్ కమీషనరేట్ ఉత్సాహబరితంగా కనిపించింది. శనివారం వరకు ఈ క్రీడాపోటీలు కొనసాగనుండగా, మహిళలు, పురుషుల విభాగాల్లో కొనసాగుతున్న పోటీలు సైబరాబాద్ కమీషనరేట్ గ్రౌండ్‌తో పాటు ఎల్‌బి స్టేడియం, గచ్చిబౌలి స్టేడియం, హెచ్‌సియు, టిజిపిఏ, వట్టినాగులపల్లి టెన్నిస్ అకాడమీ, జింఖానా గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. ఎప్పుడూ విధి నిర్వహణలో బిజీగా ఉండే రాష్ట్ర పోలీసు శాఖలో క్రీడా సంస్కృతిని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్రీడలు శారీరక

వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న పోలీసు క్రీడాకారులు

కబడ్డీలో పోటీ పడుతున్న పోలీసు మహిళా క్రీడాకారులు

దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని అన్నారు.గురువారం పురుషుల విభాగంలో ట్రిపుల్ జంప్, హ్యామర్ త్రో, పోల్ వాల్ట్, రన్నింగ్, మహిళల విభాగంలో హ్యామర్ త్రో, ట్రిపుల్ జంప్ పోటీల ఫైనల్స్‌ను నిర్వహించారు.క్రీడత్సవల సందర్భంగా సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీసు వెల్ఫేర్, వెల్‌నెస్ ఎక్స్‌పోకు విశేష స్పందన లభించింది. సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులు హాజరై ఈ ఎక్స్‌పోను సందర్శించారు.

అట్టహాసంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రి యూత్ ఫెస్ట్

అత్తాపూర్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త :
రాజేంద్రనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం అగ్రి యూత్ ఫెస్ట్ 2025-26" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవానికి డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ డా. రమణరావు, విస్తరణ సంచాలకులు డా. ఎం. యాకద్రి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డా. వేణు గోపాల్ రెడ్డి, పీజీ స్టడీస్ డీన్ డా. ఈశ్వరి, రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.గోవర్ధన్, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సునీతా దేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యువతలో సామూహిక చైతన్యం, సామర్థం మరియు సామాజిక బాధ్యతాభావం పెంపొందించడానికి యూత్ ఫెస్ట్ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు "స్పెల్ బి"పోటీలు నిర్వహించగా, మధ్యాహ్నం 2.00

నుండి 4.00 గంటల వరకు గ్రీన్ ఎక్స్‌పో, క్విజ్ నిర్వహించారు. సాయంత్రం 5.00 నుండి 6.00 గంటల వరకు ఇంగ్లీష్ ఎలోక్యూషన్ పోటీలు నిర్వహించగా, అనంతరం సాయంత్రం 6.00 నుండి రాత్రి 10.00 గంటల వరకు నృత్యం సహా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.విశ్వవిద్యాలయ ఆడిటోరియం పక్కన ఏర్పాటు చేసిన గ్రీన్ ఎక్స్‌పో ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. పర్యావరణ పరిరక్షణ, హరిత సాంకేతికతలు మరియు సుస్థిర వ్యవసాయ విధానాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలను అతిథులు పరిశీలించి అభినందించారు.

ఘనంగా హోమియోపతి కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

రామంతాపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :
రామంతాపూర్‌లోని హోమియోపతి వైద్య కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి, పూర్వ విద్యార్థి డా.ఎస్.వేణుగోపాలచారి, చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్, లాసెట్ కన్వీనర్ ప్రొ.బి.విజయలక్ష్మి, హోమియోపతి వైద్య కళాశాల అడిషనల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ డా.లింగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2019 బ్యాచ్‌కు చెందిన 106 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియోపతి వైద్యం ఎంతో ప్రాచుర్యం పొందిందని, పల్లెల నుంచి పట్టణాలకు హోమియో వైద్యం విస్తరించిందని తెలిపారు. విద్యార్థులు మెరుగైన వైద్య సేవల అందించి తగు గుర్తింపు

హోమియోపతి వైద్య కళాశాల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న డా.వేణు

రూ.23 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు : ప్రేమ్ కుమార్

వసంతపురి కాలనీలో అండర్ అండర్ గ్రౌండ్ కేబుల్ పనులను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, ఏఈ గోపాల్

మల్కాజిగిరి ఫిబ్రవరి19,ప్రభాతవార్త

వేసవికాలంలో విద్యుత్ సరఫరాలు ఇలాంటి అవాంతరాలు ఏర్పడకుండా నాణ్యమైన కరెంటు ఇవ్వడం కోసం 23 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ తెలిపారు. గురువారం హబ్సిగూడ ఎస్ ఈ వెంకన్న, సైనిక్ పురి డి ఈ అన్వర్ భాష ఆదేశాల మేరకు అండర్ గ్రౌండ్ కేబుల్ పనులను గురువారం ప్రారంభించారు. కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వసంతపురి సెక్షన్ పరిధిలోని బిజార్ నగర్ సత్తిరెడ్డి కాలనీ పివిఎన్ కాలనీ ప్రశాంత్ నగర్ తదితర ప్రాంతాల్లో గ్లోబల్టికి సమస్య తీరుతుందన్నారు. వేసవికాలంలో విద్యుత్ సంస్థలు ఎత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. విద్యుత్ సంస్థ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ గోపాల్ నాయకులు సత్యనారాయణ బాబు పెంటయ్య శివకుమార్ నిహాంత్ రెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తుర్కయంజాల్ ఫిబ్రవరి19,ప్రభాతవార్త

జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ ఆదిభట్ల సర్కిల్ 15 తొర్రూరు డివిజన్ తుర్కయంజాల్ 23వ వార్డు యువత ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్నునూ పన్సర్ డాక్టర్ రాగ్య నాయక్, ఎం రాజు నాయక్, రామావత్ కళ్యాణ్ నాయక్, రాకేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఓరుగంటి యాదయ్య, మంగళ నాయక్లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత క్రీడల వైపు ఆకర్షితులైతే శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభవెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. యువత క్రీడల వైపు ఆకర్షితులైతే శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. యువతకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షునిగా రాజేందర్ రావు

గాయత్రి నగర్ షిరిడి సాయిబాబా నూతన ఆలయ కమిటీ

మల్కాజిగిరి ఫిబ్రవరి19,ప్రభాతవార్త

మోలాలి డివిజన్లోని గాయత్రి నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ నూతన కమిటీ అధ్యక్షునిగా జి రాజేందర్ రావు ఎనుకున్నారు. గాయత్రి నగర్ లోని శ్రీ గాయత్రి షిరిడి శివ సుబ్రహ్మణ్యం సమితి, షిరిడి సాయిబాబా ఆలయం లో గురువారం ఆలయ కమిటీ సభ్యులంతా సమావేశమై నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు గా జి రాజేందర్రావు, ప్రధాన కార్యదర్శిగా ఎం వెంకట్రాంరెడ్డి, కోశాధికారిగా ఐ దయాకర్ సలహాదారులుగా కే మహేష్, సి లోహిత్ రెడ్డి, ఎస్ వెంకటేశ్వరరావులను అనుకున్నారు

బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ : సిపిఐ

శివాజీకి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

హయత్ నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

ఛత్రపతి శివాజీ అంటే మతం కాదని... సామాజిక విప్లవమని, ఆయన బహుజనుల చక్రవర్తి అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. శివాజీ 396వ జయంతి సందర్భంగా గురువారం రావి నారాయణ రెడ్డి కాలనీ ఫెజ్ 3లో నిర్వహించిన కార్యక్రమంలో వారు శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లలర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, దాసరి ప్రసాద్ అరుణ, మధు, యేశాలి నర్సింహా, సైదులు ముదిరాజ్, నవనీత పాల్గొన్నారు.

తనను ఇబ్బందుల పాలు చేసి... ఆనందంగా ఉంటుందనే హత్య

వనస్థలిపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన హత్య కేసులో పలు దిబ్రాంతికర విషయాలు వెలుగు చూసాయి. సునీత తన నుండి విడాకులు తీసుకుని మరో వ్యక్తిని పెళ్లి చేయనుకోవడం సంతోషంగా ఉండడం చూసి నిందితుడు మహేష్ భరించలేక పోయాడు. పైగా తాను కెనడా కు తిరిగి వెళ్లకుండా తనపై ఆమె కేసు పెట్టాడంతో కక్ష పెంచుకున్నాడు. హాస్టల్ లో ఉండి వారం రోజుల పాటు సునీత, ఆమె భర్త రాకపోకల మీద నిఘా పెట్టాడు. అదును చూసిసునీత ను అంతం చేసేందుకు పథకం రచించాడు. ఈ క్రమంలో ఆన్లైన్ లో కొబ్బరి బొండాలు కొట్టె కత్తి, చెట్ల కొమ్మలను కత్తిరించే పరికరం, బండలను కట్ చేసే మిషన్ లను కొనుగోలు చేసాడు. రెండు రోజులు రెక్కి నిర్వహించి బుధవారం అన్ని అనుకూలంగా ఉండడంతో హత్యకు ప్లాన్ అమలు చేసాడు. హత్యకు ఉపయోగించాల్సిన పరికరాలతో సునీత ఇంటికి వెళ్లిన మహేష్ డోర్ బెల్ కొట్టాడు. సునీత తలుపు తీయగానే లోనికి వెళ్లి ఆమె మెడపై కత్తితో దాడికి దిగి విచక్షణ రహితంగా పొడిచాడు. ఎలాగూ తనను పోలీసులు పట్టుకుంటారని ఉహించి తాను ఆత్మహత్యకు సిద్ధమై వెంట పెట్రోల్ సీసాను కూడ తెచ్చుకున్నాడు. పోలీసులు సకాలంలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. కేవలం తన నుండి విడాకులు తీసుకుని సునీత సంతోషంగా ఉండడం భరించలేకే మహేష్ ఈ దురాగతానికి పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, డివిజన్ బి.జె.పి.ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమనాథ్ తదితరులు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి , రంజీత్, శివ తదితరులు

శివాజీ జయంతి సందర్భంగా తుర్కయంజాల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బ్యాక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గడ్డిఅన్నారం పోచమ్మ బస్తీ వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న నాయకులు ధర్మేందర్, లక్ష్మణ్ సింగ్ ఠాకూర్ తదితరులు

సరూర్‌నగర్ చెరువుకట్టపై శివాజి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సామ సుందర్‌రెడ్డి

ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ నుండి బడంగ్‌పేట్ వరకు నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్: చిత్రంలో అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

శివాజి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న లక్ష్మణ్ ఠాకూర్

శివాజీ వేషాధరంలో చిన్నారులు, డోలు వాయిస్తున్న మహిళలు

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు, మాజీ కార్పొరేటర్ వంగేటి కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, టేకుల భాస్కర్‌రెడ్డి తదితరులు

చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త, రవీందర్‌గౌడ్

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చత్రపతి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ధర్మేంద్ర సత్య ప్రసాద్ సల్మాన్ బేగ్ శేఖర్ గిరిబాబు విజయ్ వికాస్ యుగంధర్ సాయినాథ్ రాహుల్ వేణుగోపాల్ సంతోష్ క్రావజ్ నరేష్ శివాని తదితరులు

బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద ఛత్రపతి విగ్రహానికి పుష్పాభిషేకం చేసిన సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, నవారు శ్రీనివాస్‌రెడ్డి, రావుల మల్లేష్ తదితరులు

రాంకీ గో బ్యాక్ అంటూ కార్మికుల ధర్నా

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: రాంకీ సంస్థ కార్మికుల పొట్టగొట్టే విధంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ స్వచ్ఛ ఆటోరిక్షా కార్మికుల యూనియన్ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. ఇంటి పన్నుతోనే చెత్త సేకరణ డబ్బులు వసూలు చేసే విధంగా మున్సిపల్ అధికారులు రాంకీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయం ముందు గురువారం గ్రేటర్ హైదరాబాద్ స్వచ్ఛఆటో కార్మికుల సంఘం అధ్యక్షులు కాట్రవత్ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛఆటో కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ కార్మికుల పొట్టను కొడుతున్న రాంకీ సంస్థకు వ్యతిరేకంగా ఈనెల 23వ తేదీన జిహెచ్ఎంసి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళనకు దిగుతామన్నారు. పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొనాలని కోరారు. మా తాత, తండ్రుల నుండి చెత్త సేకరణ చేసి

సర్కిల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న గోపాల్‌నాయక్, కార్మికులు

జీవనం కొనసాగిస్తున్నామని, మా జీవనోపాధిపై ప్రభుత్వం దెబ్బతీస్తుందన్నారు. చెత్త సేకరించగా వచ్చిన డబ్బులతోనే మా కుటుంబ పోషణ జరుగుతుందని మా పుట్టగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పుడు ప్రభుత్వం చెత్త సేకరణ డబ్బులు కూడా ఇంటి పన్నుల్లో వసులు చేసి మా కడుపు కొట్టాలని చూడడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే తన వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంశ రాజు, అర్జున్, శేఖర్, మచ్చ గిరి, చెక్క శీను, వీరస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

రామంతాపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రామంతాపూర్ ప్రధాన రహదారిలో శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిండేరు హన్మంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, సీనియర్ బిజెపి సీనియర్ నేత గడ్డం సాయికుమార్, బీజేపీ నాయకులు అజయ్ కుమార్, శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వాళ్ల బాలరాజు, ఉపాధ్యక్షులు సాయినాథ్, డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, బీజేపీ సీనియర్ నాయకులు ఊరే నాగేష్ గుప్తా, కొత్తపల్లి రమేష్, సోమ శ్రీనివాసులు, ఎస్.అరవింద్ కుమార్, వీరేందర్ గుప్తా, నాగరాజు, కులకర్ణి, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హిందూ ధర్మపరిరక్షణ కోసం శివాజీ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా రామంతా

రామంతాపూర్‌లో శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తిండేరు హన్మంతరావు తదితరులు

పూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిండేరు హన్మంతరావు మాట్లాడుతూ అసోసియేషన్ స్థాపించి 33 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారీ ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శివాజీ మహారాజ్ ఆదర్శాలను యువతలో నాటేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యువతీ, యువకులు రక్తదాన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

మైనార్టీలకు సిఎం రేవంత్ రెడ్డి చేయూత : పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మైనార్టీలకు సిఎం రేవంత్‌రెడ్డి పలు పథకాలు అందజేస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వం సలహాదారుడు మహ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారని తెలిపారు. ఉప్పల్‌కు చెందిన ముస్లిం ఫకీర్, దూదేకుల, ఇతర బలహీన ముస్లిం మైనారిటీలు ఐదుగురికి మోపెడ్‌లు, ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పదకం కింద 35 మంది మైనారిటీ మహిళలకు రూ.50 వేల చొప్పున 100 శాతం సబ్సిడీ కింద చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పదకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు, మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం కోసం వర్క్ ఆర్డర్ల జారీ చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్‌లోని లబ్ధిదారులు మహ్మద్ అబ్దుల్ ఖలీద్, వేలుపు నొరి ఖదీర్ బాషా, మిద్దె దూదేకుల హుస్సేన్, మహ్మద్ యాసిన్, పసుపుల మహబూబ్ సుభాని, ఇందిరమ్మ మైనార్టీ మహిళలు అయేషా బేగం, షేక్ రసూల్ బి, ఖాదర్ బి, సాఫీగా, రేష్మా బేగం, ఎం.డి.ముంతాజ్ బేగం, నజ

మైనార్టీ యువకులకు చేయూత అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

మీం బేగం, నజీమ్ సుల్తానా, నసీం బేగం, షాహీ, సైద్ నూర్ జహాన్, తెలబటి చిన్న కాసిం బి, జరీనా బేగం, షబానా బేగం, కౌసర్ ఫాతిమా, వేలుపురి కాసింబీ, పోతుగంటి పీరంబై , మహమ్మద్ ఫహీమ్ బేగంలకు రూ.50వేల చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అకిటి ఆగం రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్, విఠల్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, సర్పరాజ్, వంశీ, ఆఫ్జాల్ భాయ్ , అన్వర్, ఫహీమ్, హుస్సేన్, నా గూరు బాషా, అల్లా బాషా, మౌలానా, నవీసబ్ , మస్తాన్ అన్వార్ బాషా , మల్లికార్జున, సిద్ధమా పాల్గొన్నారు.

యువత ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలి

వనస్థలిపురం. ఫిబ్రవరి.19.ప్రభాతవార్త : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ చౌరస్తా నుండి చత్రపతి శివాజీ విగ్రహం శ్రీపురం కాలనీ వరకు బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహా పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రేణుక రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో మోల్లూరి నవీన్ శర్మ అయ్య ,విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , మనసురాబాద్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ , బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క యువకుడు ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకుని ఆయన అడుగుజాడ

ఛత్రపతి శివాజీ వేషధారణలో బాలుడు

ల్లో నడవాలని పలువురు ఆకాంక్షించారు. దేశం కోసం, ధర్మం కోసం, ఛత్రపతి శివాజీ గారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం శ్రీపురం కాలనీలోని శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఆ మహనీయుని జయంతి సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్ నాథ్, విష్ణువర్ధన్ రెడ్డి మరియు హిందూ బంధువులందరూ పాల్గొన్నారు.

బాలాపూర్ ఎస్‌పిఆర్‌లో ఘనంగా ఉగ్రరథ మహా మృత్యుంజయ హోమం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోనున్న ఎస్‌పిఆర్ (సామల పాపిరెడ్డి) కన్వెన్షన్స్‌లో గురువారం ఉగ్రరథ మహా మృత్యుంజయ హోమం ఘనంగా జరిగింది. బాలాపూర్ మాజీ పోలీస్ పటేల్, సరూర్‌నగర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు సామల రంగారెడ్డి, ఆయన సతీమణి వినోద ఆధ్వర్యంలో హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు పెద్ది శ్రీధర్‌శర్మ, గండికోట శ్రీకాంత్‌శర్మల బృందం రంగారెడ్డి దంపతులచే హోమ పూజలను జరిపించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన క్రతువులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనం, ఉగ్రరథ సపరివార మహా దేవతా మంటపారాధన, సంజ్ఞాఛాయ ఉషా సమేత సూర్య నమస్కారాలు, భవానీ సమేత మల్లిఖార్జున స్వామికి అభిషేకాలు, జన్మ నక్షత్ర హోమం, నవగ్రహ శాంతి హోమం, ఆయుష్మాన్ మహా మత్యుంజయ హోమం తదితర పూజలు పూజలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం గోపూజ, వృద్ధ బ్రాహ్మణ దంపతులకు సన్మానం, హోమ నిర్వాహకులకు ఆశీర్వచనం ఆ తర్వాత పండిత సత్కారంతో హోమ

మహా మృత్యుంజయ హోమం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి పూర్ణాహుతి చేస్తున్న సామల రంగారెడ్డి, వినోదలు

క్రతువులు ముగిసాయి. ఈ కార్యక్రమాల్లో సామల జయలక్ష్మి జనార్ధన్‌రెడ్డి, సామల ప్రవీణ్‌రెడ్డి, డాక్టర్ నవీన్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, సాయిప్రియ, స్పందన, వైష్ణవి, శ్రావణి, పావని, డాక్టర్ అశ్విని, సుచిత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, డాక్టర్ సందీప్‌రెడ్డి, పులుసాని విజయలక్ష్మి ప్రతాప్‌రెడ్డి, శ్యమంత హన్మంత్‌రెడ్డి, సింగిరెడ్డి అనిత శంకర్‌రెడ్డి, వీణ పాండు రంగారెడ్డి, పులుసాని మధుసూదన్‌రెడ్డి, సామల కుటుంబ సభ్యులతో పాటు నిమ్మల నిరంజన్‌గౌడ్, సింగిరెడ్డి జైహింద్‌రెడ్డి, తూళ్ళ బాలాగౌడ్, శివ, మ్యాకల బాబు తదితరులు పాల్గొన్నారు.

మాధవనగర్‌లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్

సైదాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ మాధవనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ గురువారం డిఇ రాజేందర్, ఎఇ పర్వతాలుకు వినతిపత్రం అందజేశారు. కాలనీలో లో ఓల్టేజి సమస్యతో పాటు హెవీ లోడ్ వల్ల తరచుగా ట్రిప్ అవుతుందని, సమస్య పరిష్కారానికి కొత్తగా మరో 160 కెవి ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. రోడ్డునెం. 1లో దారి మధ్యలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను మరో చాటుకు మార్చాలని, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంయుక్త కార్యదర్శి ఉయ్యాల యాదయ్యగౌడ్, కోశాధికారి రమా విజయసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్ యంత్రం ఏర్పాటు

దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ నేత గంధం నాగేశ్వర్‌రావు తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : దోమల నివారణ మిషన్ స్వంత నిధులతో ప్రత్యేకంగా ఫాగింగ్ యంత్రం ఏర్పాటు చేస్తున్నామని మాజీ కార్పొరేటర్ గందజం జోత్స్నా నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు గురువారం దోమల నివారణ కోసం డివిజన్ ప్రజలకు రెండు ఫాగింగ్ యంత్రాలను ఏర్పాటు చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రామంతాపూర్ లో దోమల బెడద అధికంగా కావడంతో డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీంతో తన స్వంత నిధులతో దోమల నివారణ మిషన్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ ప్రజలకు తన సహకారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్‌లో శివాజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న సభ్యులు మందముల అంజిరెడ్డి, యు.బి.చారి తదితరులు

పార్కుల్లో వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాలి : మధుకర్‌రెడ్డి

పార్కును పరిశీలిస్తున్న జడ్‌సి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మధుకర్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ లోని మనోహర్ నగర్, లక్ష్మీనగర్, వాణినగర్ పార్కులలో వాకింగ్ ట్రాక్‌లు, టాయిలెట్స్, ఓపెన్ జిమ్ పనులను వెంటనే ప్రారంభించాలని బిజెపి సీనియర్ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి, జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. మూడు పార్కులను గురువారం జడ్‌సి పరిశీలించారు. ఈ సందర్భంగా మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ పార్కుల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి ఇందిరాభాయి, డిడి దేవజ, మేనేజర్ భాస్కర్, డిసి మంగతాయారు. డిఇ వెంకట్‌రాజు, ఎఇ శిరీష, కాలనీవాసులు కృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి, లలిత, సరస్వతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

బాలాజినగర్‌లో..

బాలాజినగర్‌లో జరుగుతున్న బాక్స్ డ్రెయిన్ పనులను బిజెపి సీనియర్ నాయకులు జంగం మధుకర్‌రెడ్డి పరిశీలించారు. స్థానికులకు